# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 09-04-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **దేశ వ్యాప్తంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది.**
2. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
3. **భోగాపురం విమానాశ్రయం పనులు 71శాతం పూర్తయ్యాయని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు.**
4. **హైదరాబాద్‌లోని దిల్ సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసింది.**
5. **రబీ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.**

==========================

దేశ వ్యాప్తంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తర్వాత ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిన్నటి నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చిందని నోటిఫికేషన్ జారీ చేసింది. గత వారం, పార్లమెంటు ఉభయ సభలు ఈ చట్టాన్ని ఆమోదించాయి. సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా కొత్త చట్టం పనిచేస్తుంది. ఆస్తి నిర్వహణలో పారదర్శకతను పెంచడం, వక్ఫ్ బోర్డులు, స్థానిక అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వాటాదారుల హక్కులను రక్షించడం వంటి అశాలకు ఈ చట్టం దోహదపడనుంది.

--------------------------

ప్రపంచ వినోద పరిశ్రమకు కేంద్రంగా మారేందుకు భారత్ సిద్ధమవుతోంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ – "వేవ్స్" సదస్సు మే 1 నుండి 4వ తేదీ వరకూ ముంబైలో జరగనుంది. ప్రపంచ వినోద వేదికల కోసం, కంటెంట్ సృష్టికర్తల వ్యవస్థ కోసం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత ప్రాచుర్యం పొందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొంటూ..

...వాయిస్.. 30 సెకన్లు

--------------------------

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యం పీ-4 కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జీరో పావర్టీ, పీ-4పై నిన్న ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా రాష్ట్రస్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మార్గదర్శులను కలెక్టర్లు, మంత్రులు, శాసన సభ్యులు గుర్తించేలా వ్యవస్థను రూపొందించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయం పనులు 71శాతం పూర్తయ్యాయని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయాన్ని ఆయన నిన్న సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. 2026 నాటికి విమానాశ్రయం పూర్తవుతుందని పేర్కొంటూ..

వాయిస్...28 సెకన్లు

---------------------------

హైదరాబాద్‌లోని దిల్ సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసింది. 2016లో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్షను విధించింది. ఆ కోర్టు తీర్పును రద్దు చేయాలని వారంతా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయగా వాటిని హైకోర్టు తిరస్కరించిదని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిందని ఎన్ ఐఏ తరఫు న్యాయవాది తెలుపుతూ,

..వాయిస్..26 సెకన్లు

కాగా బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని పేర్కొన్నారు.

---------------------------

తెలంగాణలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. తొలుత ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని మంత్రి వివరించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో రబీ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఢిల్లీలో భారత ఆహార సంస్థ- ఎఫ్ సి ఐ మేనేజింగ్ డైరెక్టర్‌తో మంత్రి నిన్న సమావేశమై

రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు, చెల్లింపుల వివరాలపై చర్చించారు. అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ,

వాయిస్ ..29 సెకన్లు

---------------------------

దేశ వ్యాప్తంగా చిన్నారులు, స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కోసం పోషక ఆహారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "జాతీయ పోషకాహార మిషన్ "ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 7 వ విడత పోషణ పక్షోత్సవాలను ఈ నెల 22 వ తేదీ వరకు నిర్వహిస్తోంది. పోషన్ పఖ్వాడా చిన్నారుల జీవితంలో పోషక అభివృద్ధికి కీలకమైన మొదటి వెయ్యి రోజులపై దృష్టి పెడుతుంది.

కాగా.. మహిళల్లో పోషకాల ఆవశ్యకతపై ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈ రోజు ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్–ఐపీఎల్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఈరోజు గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరగనుంది. కాగా నిన్న ముల్లాన్ పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది.

---------------------------

దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఈదురు గాలులు, ఉరుములలతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ,

వాయిస్ 34 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

=====================